తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
08 మే 2025
పేజీలు : 8
Follow :

# ప్రజల ప్రాణాలు కాపాడడమే నా బాధ్యత

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జరిగిన హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఎం.ఎస్.రాజ్‌ఠాగూర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో భాగంగా గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పలువురు ద్విచక్ర వాహనదారులకు స్వయంగా హెల్మెట్లు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాగూర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరి ప్రాణం అమూల్యమని, రోడ్డు ప్రమాదాల నుండి మనప్రాణాలను కాపాడుకోవడంలో హెల్మెట్ ముఖ్యపాత్ర పోషిస్తుందని, ప్రభుత్వపరంగా,పోలీస్ విభాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం బాధ్యత మాత్రమే కాదు, మానవీయ విధి అన్నారు. యువత హెల్మెట్ ధరించడం అవసరమనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా పంచడం జరిగిందన్నారు. అలాగే, ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ అధికారి జ్యోతి మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే రోడ్డు ప్రమాదాలలో చాలా వరకు హెల్మెట్ లేకపోవడం వల్లే తీవ్ర దుస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అందుకే పోలీస్ శాఖ ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్, డిసిపి (అడ్మిన్) రాజు, ఏసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి జాన్ నర్సింహులు, ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, సంతోష్ కుమార్, రామరాజు, సంబంధిత సిబ్బంది అధికారులు, మున్సిపల్ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, మోటార్ బైక్ యూనియన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వాహనదారుల్లో జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయుక్తంగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ తమ బిజీ షెడ్యూల్ మధ్యలో ఈ కార్యక్రమానికి హాజరై, ప్రజలపై తన పట్ల ఉన్న ప్రేమను, రోడ్డుపై భద్రత పట్ల ఉన్న నిబద్ధతను ప్రదర్శించారు. కార్యక్రమం ట్రాఫిక్ పోలీసులు, పాల్గొన్న ముఖ్యులు, ప్రజలు హెల్మెట్ ఉపయోగాన్ని ప్రతిరోజూ తప్పనిసరిగా అనుసరించాలని ప్రతిజ్ఞ చేశారు

# సింగరేణి యాజమాన్యానికి టీబీజీకేఎస్ సమ్మె నోటీసు..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి యాజమాన్యానికి టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చామని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న జరుగనున్న సమ్మెలో కార్మికులు పాల్గొన్నాలని ఆయన సూచించారు. రెండు సంవత్సరాల నుంచి పెర్క్ ట్యాక్స్‌ను రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ. 26వేలు జీతం ఇవ్వాలన్నారు. సింగరేణి ఉద్యోగులకు ఉన్న సిక్ లీవ్‌లను ఇఫ్-పే అమ్ముకోవడానికి అనుమతివ్వాలన్నారు. అదే విధంగా నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 11డిమాండ్లతో కూడిన నోటీసును ఇచ్చామన్నారు. మే 20న జరిగే సమ్మెలో భాగంగా సింగరేణి నుంచి కార్మికులు హాజరుకావాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు మాదాసి రామమూర్తి, నూనె కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణానికి అధికారులు పర్మిషన్ ఇచ్చారు..

## బిజెపి నాయకులు అడ్డుకుంటున్నారని క్రైస్తవుల ఆవేదన..



**ఎల్లారెడ్డిపేట, మే 07,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని బిజెపి నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవాలని చూస్తున్నారని బుధవారం క్రైస్తవులు ఆవేదన వ్యక్తం చేశారు. చర్చి నిర్మాణానికి అన్ని పర్మిషన్లు ఉన్నా బిజెపి నాయకులు అడ్డుకోవడం ఏంటని క్రైస్తవుల ప్రశ్నించారు. లీగల్‌గా అన్ని పర్మిషన్లు తీసుకొని మేము చర్చి నిర్మాణాన్ని చేపడుతున్నామని స్థానిక చర్చి పాస్టర్ తెలిపారు. అక్రమంగా తమ చర్చి నిర్మాణాన్ని బిజెపి నాయకులు అడ్డుకోవాలని చూస్తున్నారని చర్చి పాస్టర్ అన్నారు. కొందరు కావాలనే మత విద్వేషాలను రెచ్చగొట్టాలని ఉద్దేశంతో తమ పరిధిలో పర్మిషన్లు తీసుకొని చర్చి నిర్మాణం చేపడితే కొందరు రెచ్చగొట్టి నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అన్నారు. చర్చి నిర్మాణాన్ని బిజెపి నాయకులు అడ్డుకోగ సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని బిజెపి నాయకులను నచ్చజెప్పి అక్కడి నుండి పంపించారు. అనుమతి ఇచ్చిన గ్రామ కార్యదర్శిని బిజెపి నాయకులు నిలదీశారు. గొడవ తీవ్ర స్థాయికి రావడంతో పోలీసులు ఇరువర్గాలను శాంతియుతంగా పరిష్కారించుకోవాలని ఆదేశించారు.



# బొగ్గుగని కార్మికులకు డ్రెస్‌కోడ్‌కు రూ.12,500 ఆమోదం..

## బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :** కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) అపెక్స్ జేసీసీ సమావేశం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో బొగ్గుగని కార్మికుల డ్రెస్ కోడ్ కోసం రూ. 12,500 ఆమోదం తెలిపిందని బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి తెలిపారు. అపెక్స్ జెసిసి సమావేశానికి సిఐఎల్ చైర్మన్ పిఎం ప్రసాద్ అధ్యక్షత వహించిన సమావేశంలో బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతీ కార్మికునికి మూడు డ్రెస్సులు అందజేయడానికి రూ. 12500 నిర్ణయించారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐఎల్ డైరెక్టర్ (పర్సనల్) వినయ్‌రంజన్, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అపెక్స్ కమిటీలో జరిగిన నిర్ణయాన్ని సింగరేణి సంస్థలో అమలు చేయాలని మీడియా అధికార ప్రతినిధి, బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు.

# ఆర్ట్స్..క్రాఫ్ట్స్ డ్రాయింగ్..పెయింటింగ్‌లో ఉచిత శిక్షణ తరగతులు..



**గోదావరిఖని, జనంసాక్షి :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 4 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, పెయింటింగ్ వేసవి ఉచిత శిక్షణ తరగతులను గోదావరి ఖనిలో నిర్వహించనున్నట్లు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. ఈ శిక్షణపై ఆసక్తి ఉన్న పిల్లలు ఈనెల 12వ తేదీలోపు, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫొటోస్‌లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్‌ను సంప్రదించగలరని తెలిపారు.



# వాసవి మాత జయంతి ఉత్సవాలు

**ఎల్లారెడ్డిపేట, మే 07,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వాసవి మాత జయంతిని పురస్కరించుకొని బుధవారం వాసవి మాత ఆలయంలో జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. ఉదయం నుండి పుణ్యాహవాచనము, గణపతి పూజ, అర్చన అలంకరణ నిర్వహించారు. 50 మంది మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు డ్రా ద్వారా అమ్మవారి శేష వస్త్రం చీరను బహూకరించారు. ఈ డ్రాలో బొందుగుల పద్మ బహుమతిని గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండా చిన్న మల్లేశం, కోశాధికారి బొమ్మకంటి రాజేశం, గంప అంజయ్య, గంప నాగేంద్రం, బొమ్మకంటి రాజయ్య, అల్లాడి మురళి, నగుభూతు రాము, బచ్చు ఆంజనేయులు, బచ్చు శ్రీనివాస్ 60 మంది ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.



# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం..

- అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి..
- మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీకి అందించండి..
- సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ..
- ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం..
- సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు

గోదావరిఖని, జనంసాక్షి :
శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని,ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది.మెడికల్ బోర్డు ప్రక్రియలో అన్‌ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమవసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (06.05.2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది.అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని,కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది.అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది.అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది.అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు,ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది.అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే,ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది.గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది.ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది.సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.com కు సమాచారం ఇవ్వాలని సూచించింది.



## సత్యసాయి ఆలయంలో అమ్మ పాదపూజ

### -ఘనంగా ఈశ్వరమ్మ దినోత్సవం

**యైటింక్లయిన్ కాలని మే 07 (జనంసాక్షి) :**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సులతో బుధవారం ఈశ్వరమ్మ దినోత్సవం సందర్బంగా శ్రీ సత్యసాయి మందిరంలో ముందుగా ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలవికాస్ విద్యార్థిని విద్యార్థులచే అమ్మ పాదపూజ నిర్వహించడం జరిగిందని కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ.,... మాతృత్వ ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపంగా నిలుస్తుంది. ఈశ్వరమ్మ భగవంతుని తల్లి మాత్రమే కాక, భక్తులందరిపట్ల మమకారంతో, ప్రేమతో, అనురాగంతో నిండిన ఒక మాతృమూర్తిగా నిలిచారన్నారు. ఈశ్వరమ్మ తమ కుగ్రామంలో కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్యను అందించే సత్య సాయి విద్యాసంస్థలు, అత్యాధునిక పరికరాలతో కూడిన ఆసుపత్రులు లక్షలాది మంది పేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించే విధంగా ఏర్పాటు చేశారన్నారు. కాగా వేల గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే సుజల స్రవంతి ప్రాజెక్టులు లక్షల మందికి ఉపయోగకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆనంతరం బాలవికాస్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో స్వరూప, మల్లయ్య, భాస్కర్, బుగ్గాజీ, లక్ష్మీ నారాయణ్, సీతారాం, కిష్టయ్య, ఉదయ్, టి. శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, సరోజ, మంజుల, అమ్మనగంటి రమ, బాలవికాస్ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కంటిన్యూస్ మైనర్‌పై పని చేయుటకు సి-గ్రేడ్ ఆపరేటర్లకు ఇంటర్వ్యూ

**యైటింక్లయిన్ కాలని మే 07 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియా వకీల్‌పల్లి గనిలో ఉన్న కంటిన్యూస్ మైనర్ యంత్రానికి అర్హత కలిగిన ఉద్యోగులకు సి- గ్రేడ్ ఆపరేటర్ ఎంపికకై వకీల్‌పల్లి గని ఏజెంట్ కార్యాలయం నందు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలో అర్హత కలిగిన ఇద్దరు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వకీల్‌పల్లి గని ఏజెంట్ ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహ రావు, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, గని మేనేజర్ పి. రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉరేసుకుని యువకుడి బలవన్మరణం



**ఎల్లారెడ్డిపేట, మే 07,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఒగ్గు మహేష్ (21) బుధవారం ఉరివేసుకొని బలవన్మణ మరణానికి గురైయ్యాడు. పంట పొలం వద్ద ఉన్న బావి గడ్డకు ఉన్న చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందాడు. మృతునికి సోదరుడు నాగేష్, తల్లి రాజవ్వలు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## పాక్ జాతీయులు వెంటనే దేశం విడిచి పోవాలి వినతి..

రామగుండం, జనంసాక్షి :
భారత దేశంలోని శత్రు దేశమైన పాకిస్తాన్ జాతీయులు వెంటనే దేశం వదిలి పోవాలని కోరుతూ. అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ కు బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలోవినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోడకుంట సుభాష్ మాట్లాడుతూ.బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా. పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి. నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి



ఆదేశాలతో వినతి పత్రాలు ఇస్తున్నామని అన్నారు. భారత దేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులపై పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించాలని. పాకిస్తాన్ అనుకూల ప్రకటనలు చేస్తున్న ప్రతి ఒక్కరి పై దేశ ద్రోహం కేసు పెట్టాలని.ఇక్కడి ఉప్పు తింటూ పాకిస్థాన్ దేశం మీద ప్రేమ ఉన్నవాళ్లు సైతం వెళ్లి పోవచ్చని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో భూషిపాక సంతోష్. కొల్లూరి లక్ష్మణ్. అలకుంట మల్లేష్. మాద అనిల్ రెడ్డి. బాలసాని సత్యం. మాద ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కల్తీ కల్లు ఆరోగ్యానికి హానికరం

• కమ్మర్పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి



**కమ్మర్పల్లి07మే(జనంసాక్షి):** కల్తీ కల్లు ఆరోగ్యానికి హానికరమని కల్తీ కల్లు అమ్మడం నేరమని కమ్మర్పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి తెలిపారు. బుధవారం రోజు కమ్మర్పల్లి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్,డీఎస్పీ సోమనాథన్ ఆదేశాలనుసారం కల్తీ కల్లు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై జి.అనిల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో మాదకద్రవ్యాలు ఆల్ఫోజలం 1086 గ్రాములను పోలీసులు స్వాధీనం చేసుకొని సిఆర్ఎన్ ఓ 127/2025లో కేసు నమోదు చేయబడిందని జిల్లాలో కూడా కల్తీ కల్లు సరఫరా జరుగుతుంది కాబట్టి కల్తీ కల్లుకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎవరైనా కల్తీ కల్లు తయారుచేసిన కల్తీ కల్లు విక్రయించినట్లు తెలిస్తే వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో నాలుగు గ్రామాలలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్కడైనా కల్తీకల్లు మరియు డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కాల్ చేసి తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వ్యక్తి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీ, మోదీకి సెల్యూట్



**ముస్తాబాద్ మే 7 (జనంసాక్షి):** పహల్గంలో ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటైన స్పందనకు శ్రీకారం చుట్టిందని పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపు దాడులు చేసి , దేశ సత్తా చాటిన ఇండియన్ ఆర్మీకి, ప్రధానమంత్రి మోదీ దార్శనిక నాయకత్వానికి బిజెపి మండల అధ్యక్షుడు సౌల క్రాంతి పక్షాన సెల్యూట్ చేస్తున్నామని అధ్యక్షుడు తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల లక్ష్యంగా దాడులు ప్రారంభించిన దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో మండలంలో వ్యాప్తంగా బిజెపి శ్రేణులు అన్ని దేవాలయాల్లో ప్రత్యేక, పూజలు ప్రార్థనలు నిర్వహించారు వివేకానంద విగ్రహం వద్ద పట్టా కాయ లు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మేంగన్ మహేందర్, మీస శంకర్, కరెడ్ల రమేష్ రెడ్డి, చిటప్లిని శ్రీనివాసరావు, గోపి, ఓరగంటి సత్యం, బిజెపి నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మండల్ టాపర్‌కు సన్మానం



**కమ్మర్పల్లి 07మే (జనంసాక్షి):** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి పాఠశాల విద్యార్థి నందగిరి వర్షిత్ 589/600 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు బుధవారం రోజున మండల విద్యాధికారి నేర.ఆంధ్రయ్య విద్యార్థిని కి శాలువ,మెమెంటోతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థికి సూచించారు.అలాగే ప్రతి విద్యార్థి కూడా ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి కరస్పాండెంట్ గుండోజి.దేవేందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సౌమ్య,ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుస్తె, మట్టెలు ఆర్థికసాయం వితరణ చేసిన నాయకులు



**ముస్తాబాద్ మే 7 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం మొర్రాయిపలే గ్రామంలో సడిమేల వెంకటి సత్తవ్వ కూతురు దేవిక వివాహానికి సడిమేల దేవవ్వ దేవయ్య కూతురు అఖిల వివాహానికి, సడిమెల లలిత దేవయ్య కూతురు వివాహానికి మూడు కుటుంబాలకు పుస్తే మట్టెలు వితరణ చేసిన గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావు . పుస్తెలు అందించారు. మూడు కుటుంబాలకు మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం , పంపిణీ చీటీ జితేందర్ రావు ప్రతి కుటుంబానికి 2000 రూపాయలు, కల్వకుంట్ల ప్రసాద్ రావు. నరేందర్ రావు 2200 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మొర్రాయి పల్లె మాజీ సర్పంచ్ సడిమెల సుజాత ఎల్లం, మట్టెలు సొంత డబ్బులతో అందించారు. సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాలను ఆదుకోవడం ఆడపిల్ల పెండ్లికి సాయం చేయడం గొప్ప మనసున్న మహారాజులు. ఏదో ఒక రూపంగా ఆర్థికసాయం అందించడం చాలా గొప్ప విషయం ఆర్థిక సాయం అందించిన వారి కుటుంబాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మొర్రాయిపల్లె మాజీ సర్పంచ్ సుజాత ఎల్లం ,మాజీ సర్పంచ్ చిట్లేని శ్రీనివాస్ రావు, కిషన్, రాజానర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆ కుటుంబాలు పుస్తె మట్టెలు వితరణ చేసిన దంపతులకు ఆర్థిక సహాయం అందించిన వారికి ధన్యవాదములు తెలిపారు ఫోన్‌చేసి అడిగిన వెంటనే పుస్తె మట్టెలు వితరణ చేసిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ మే 7 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత అయిన వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు ముస్తాబాద్‌లోని పోతుగల్ రోడ్‌లో గల శివాలయంలో అంగరంగ వైభవంగా అత్యంత వైభవపేతముగా. ముస్తాబాద్ పట్టణ మండల ఆర్య వైశ్యులు నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా వాసవిమాత ఉత్సవ విగ్రహానికి అష్ట అభిషేకాలు, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణతో పాటు, కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడినవి. ముస్తాబాద్ పట్టణ మండల ఆర్యవైశ్య మహిళా సోదరీమణులు వాసవిమాతకు ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు కూర సంతోష్, సభ్యులు గందె రమేష్, చంద విజయ్ కుమార్, ఉప్పల చంద్రం, కూర నగేష్, పప్పుల శ్రీధర్, నార్ల కృష్ణమూర్తి, బండారి సత్తన్న, అంజన్న, రమేష్, గందే చంద్రం, నార్ల శ్రీనివాస్, మొరం శెట్టి బాలరాజు, అన్నమయ్య శ్రీను, కొండాపూర్ శీను, కాలా భైరవ రాజు, పప్పుల శ్రీనివాస్, పడమటింటి శంకరయ్య, అయితేపప నందం, మహిళా సంఘం సభ్యులు పద్మజ, మేఘ మాల, సుజాత, లలిత, దివ్య, అనురాధ, సంధ్య, రాణి, లావణ్య, మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలను తిరిగి పంపించాలి

• మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు





**తంగళ్ళపల్లి మే 07(జనంసాక్షి):** దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకాస్థానీయులను గుర్తించి వారిని దేశం విడిచి వెళ్లే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి గుర్తింపు కార్డులు లేకుండా మసీదులలో ఇతర ప్రాంతాల్లో ఉన్నటువంటి ముస్లింలను గుర్తించి వెంటనే వారిని పాకిస్థాన్‌కు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పాకిస్తాన్ మద్దతుతో దేశంలో ఉండిపోతున్న పాకిస్తాన్ పౌరులను గుర్తించాలని అన్నారు. అలాగే మే 22వ తేదీన కరీంనగర్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో ఏక్తా యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు వినయ్, ఓబీసీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జీవన్, మధుసూదన్, పోకల శ్రీనివాస్, రాజు ,అనిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో న్యాయం చేయండి

• గ్రామపంచాయతీ ముందు నిరసనకు దిగిన మహిళలు



**ముస్తాబాద్ మే 7 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామపంచాయతీ ముందు నిరసన చేపట్టిన మహిళల ఈ సందర్భంగా నిరసన తెలుపుతున్న మహిళలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇడ్ల ఎంపికలో కాంగ్రెస్ నాయకులు కమిటీ వేసుకొని గుట్టుచప్పుడు కాకుండా తమకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే విదంగా జాబితా ఎంపిక చేస్తున్నారని ఆరోపణ .రోడ్డు వెడల్పులో ఇండ్లను తొలగించడం జరిగింది. సీసీ రోడ్డు డబల్ రోడ్డు వలన దళితులం నష్టపోయాం కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి గతంలో ఉన్నటువంటి ఇండ్లలో,వర్షం పడితే ఇండ్లలోకి నీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మరి కొందరి ఇండ్లు రోడ్డుకు లోపలి వైపు ఉన్నా శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు.కాబట్టి ఎంపిక ప్రక్రియ అందరి సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మహిళలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శంకరమ్మ, లస్మవ్వ, హంస,శోభా ,ఎల్లవ్వ,సుజాత బాబాయి, నరేష్, పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**బోధన్, మే 7 (జనంసాక్షి):** వైశాఖ శుద్ధ దశమి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ జన్మోత్సవము సందర్భంగా బుధవారం బోధన్ పట్టణం పోస్ట్ ఆఫీస్ వద్ద గల శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారికి నూతన వస్త్ర అలంకరణ, అష్టాదశ పండ్ల రసాలతో అభిషేకాలు పంచామృత అభిషేకాలు పెద్ద ఎత్తున మహిళలతో కుంకుమార్చన పూలఅర్చన మహిళలు ఆలయంలో భజనలు కీర్తనలు నిర్వహించారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య మరియు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , మరియు ,శక్కర్ నగర్, కొత్త బస్టాండ్, ఎల్బిఎస్ నగర్, రాకాసిపేట్ , పోస్ట్ ఆఫీస్ ఏరియా ఆర్యవైశ్య సంఘసభ్యులు కొత్త రాజేశ్వర్, గంజి వెంకటేశం, పబ్బ మురళి, కంటాల రమేష్, కన్నె సంతోష్, వాసర గంగాధర్, గంగం కిరణ్, పార్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి అరెస్టు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 7 (జనంసాక్షి)** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, అదే విధంగా జిల్లాలో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశ్ వారిని, రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిరవించి అరెస్ట్ చేయాలని బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ తరుపున గౌరవ కలెక్టరేట్ ఎఒ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నా. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు నేహాల్, నాయకులు నరేందర్, వెంకట, సురేష్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేటలో భక్తిశ్రద్ధలతో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

నాగిరెడ్డిపేట్,మే 7 జనంసాక్షి
వైశాఖశుద్ధ దశమి సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కన్యకా పరమేశ్వరి జయంతిని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి అమ్మవారికి అష్టాదశ పండ్ల రసాలతో అభిషేకం పంచామృత అభిషేకం నూతన వస్త్రాలతో అలంకరణ చేసి పుష్పార్చనలతో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమార్చన పూల అర్చన చేయడంతో పాటు భజనలు కీర్తనలు ఆలపించి కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్న ప్రసాదన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పదవ తరగతిలో 90% పైగా మార్కులు వచ్చిన విద్యార్థినిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సతీష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి దిగంబర్ గుప్తా, క్యాషియర్ బాల నాగయ్య గుప్తా, కార్యవర్గ సభ్యులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# రక్షణతో కూడిన ఉత్పత్తిని వెలికితీయాలి

✧ ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్
✧ రక్షణ చర్యలు పాటించేలా యాజమాన్యం చూడాలి



**యైటింక్లయిన్ కాలని మే 07 (జనంసాక్షి) :** బొగ్గు ఉత్పత్తి మోజులో సింగరేణి అధికారులు రక్షణ చర్యలు మర్చిపోతున్నారని ఆర్జీ-2 ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఐఎన్‌టియుసి సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రెటరీ నాచకోని దశరథం గౌడ్, బ్రాంచ్ సెక్రటరీ ఆకుల రాజయ్య, ఫిట్ సెక్రటరీ జగదీష్‌లతో కలిసి ఏరియాలోని వకీల్‌పల్లి గనినీ సందర్శించారు. చైర్ లిఫ్ట్ పైన సిమెంట్ బ్యాగును తీసుకెళ్తూ ప్రమాదానికి గురైన కార్మికుడికి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఉద్యోగంలోకి వచ్చిన బదిలీ వర్కర్లకు అవగాహన లోపం ఉంటుంది. కనుక వారికి అన్ని రకాల మెలకువలను నేర్పిన తర్వాతనే భూగర్భ గనుల్లో పనులు చేయించాలని కోరారు. ఉత్పత్తికి 100శాతం సహకరిస్తాం కానీ కార్మికుల రక్షణ చర్యలు తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే సహించేది లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు వారు ఎదుర్కొంటున్న పని స్థలాల వద్ద అధికారుల ఒత్తిడిని వివరించారు. అదేవిధంగా గత అనేక రోజులుగా ఎన్నో సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పెడచెవిన పెడుతోందన్నారు. కార్మికుల విశ్రాంతి గదులు ఏ క్షణాన కూలిపోతాయో తెలియని ప్రమాదకర స్థితిలో ఉన్నాయన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే బదులు, ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన యాజమాన్యాన్ని మరోమారు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాకం శ్రీకాంత్, నాయకులు సమ్మయ్య, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, వికాస్, వెంకటేశ్వర్లు, శశి, అభిలాష్, నజీర్, రమేష్, మనోహర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ టాపర్లను సన్మానించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని కమాన్ పూర్ మెదటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని రాధారపు శ్రీ వర్ష కి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెబెల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. అలాగే జూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని కమాన్ పూర్ మండలంలో మెదటి ర్యాంక్ అలాగే జిల్లాలోనే సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థి వైద్య శ్రీ వరుణ్ ను యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెబెల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు సుమన్ చిగురు రవి బోనాల పవన్ మాదాసు విజయ్ గడ్డం రాజ మహేందర్ మారుతీ, మహేష్, మారుతి, చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఎక్స్ జిల్లా ప్రెసిడెంట్ జెమినీ గౌడ్, గడ్డం రాజ మహేందర్ మారుతీ, మహేష్, బొల్లంపల్లి మారుతి, చొప్పరి సంతోష్, చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

○ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ నాయకుల పెత్తనం..
○బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి




చిగురుమామిడి, మే 07(జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఈ జాబితాను రూపొందించడంలో ఆంతర్యం ఏమిటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు లేని వారికి, కిరాయి గృహాల్లో ఉన్న వారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేస్తున్నారని, అర్హులైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి మండలంలో కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని సోషల్ మీడియా గ్రూపులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే పోస్టులు పెడుతున్నారని, హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే స్పందించి మండలంలో అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, వీటి ఎంపికలో అధికారులను బలి పశువులను చేయకుండా పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు. మొదటి విడతలో ఎంపికైన గునుకుల పల్లె గ్రామపంచాయతీలో ఏఈ సమక్షంలో ముగ్గు పోసిన ఇంటికి బిల్లు రాకుండా అడ్డుకుంటున్నారని, 400 చదరపు అడుగుల నుండి 600 వరకు ఉండాలనే నిబంధనను తొలగించాలని ఆయన కోరారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోతే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగల్ విండో చైర్మన్ రమణారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పేసరి రాజేశం పాల్గొన్నారు.

